www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం 23 మార్చి 2025


## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003




# గ్రామాల్లో ఇక రెవెన్యూ సేవలు!



## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- 10,954 గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులు మంజూరు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వం
- రెవెన్యూ శాఖలో మార్పులు చేర్పులు చేపట్టిన సర్కారు
- గతంలో ఉన్న వీఆర్వో, వీఆర్ఏల స్థానంలో కొత్తగా గ్రామ పాలనా అధికారులు

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగా రెవెన్యూ గ్రామానికి అధికారిని నియమించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (జీపీఓ) పోస్టులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుంచి ఆప్షన్ తీసుకొని వారిని 'గ్రామ పాలన అధికారి'గా నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు


మిగతా 2లో

# జిల్లాను పర్యాటక రంగంలో అభివృద్ధికి చేయాలి

3లో

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రికి పలు సూచనలు
- మిడ్ మానేరు బోటింగ్, నాంపల్లి గుట్ట, రోప్ వే ఏర్పాటు
- పర్యాటక కేంద్రాలుగా పలు దేవాలయాలు



# రేపటి నుంచి టెలిఫోన్ ప్రజావాణి

3లో

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్





## దెబ్బతన్న పంటలను పరిశీలించిన కలెక్టర్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలోని కురిసిన భారీ వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. శనివారం జగిత్యాల జిల్లాలోని పలు మండలాలలో భారీగా కురిసిన వడగళ్ల వానకు దెబ్బతిన్న పలు మండలాలలో పంటలను కలెక్టర్ సందర్శించారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో వరి పైరు, వెల్గటూర్ మండలంలోని రాంనూరు గ్రామంలో వరి పైరును పరిశీలించారు. జగిత్యాల్ రూరల్ మండలంలో లక్ష్మీపూర్ గ్రామం లోని వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఏఓ భాస్కర్, ఎంపీడీవో, ఎమ్మార్వో సంబంధిత అధికారులు ఉన్నారు.



## నష్టపరిహారం అందించాలి

### మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**కలంజ్యోతి, జగిత్యాల :** వడగళ్ల వర్షంతో పంట దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం రైతులను నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల రూరల్ మండలం హైదర్ పల్లి గ్రామంలో అకాల వర్షంతో నష్టపోయిన మొక్కజొన్న పంటను రైతులతో కలిసి వసంత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని మండలాన్ని కేంద్రంగా కాకుండా గ్రామాన్ని కేంద్రంగా తీసుకోవాలన్నారు. అనంతరం పడస వెంకటి అనే రైతుకు చెందిన గేదె పిడుగుపాటుతో మరణించగా రైతును పరామర్శించి ప్రభుత్వం రైతుకు తగిన నష్టపరిహారాన్ని అందించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలోప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంజన్న, సీనియర్ నాయకులు గంగారెడ్డి, సాగి సత్యం రావు, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, నాయకులు నర్సయ్య, మహిపాల్, శంకర్, గంగాధర్, స్వామిరెడ్డి, నరేష్, శేఖర్, బదే భీమయ్య, భూమయ్య, దుబ్బ రాజం, రాజన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ప్రారంభం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** పాత మగ్దూంపురం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ శంషాద్దీన్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, గ్రామ ప్రజలు నానుమస కర్ణాకర్, నానుమస వీరస్వామి, మేకల సదయ్య అలవాలా శ్రీను, శంకషి రంజిత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇక రెవెన్యూ సేవలు!

▸▸ మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. ఇప్పటికే ఇతర శాఖల్లో వీలినమైన వీఆర్వోలు, వీఆర్ఏల నుంచి రెవెన్యూ శాఖ ఆప్షన్స్ తీసుకున్నది. ఇందులో 7 వేల లోపే జీపీవోలుగా చేసేందుకు ముందుకు వచ్చారు. వీరందరికీ ఒక పరీక్ష నిర్వహించి, వారి నైపుణ్యాలను అంచనా వేశాకే.. జీపీవోలుగా నియమించనున్నారు. వీళ్ల ద్వారా దాదాపు 6 వేల వరకు పోస్టులు భర్తీ అవుతాయని తెలిసింది. ఇక మిగిలిన పోస్టులను డిగ్రీ అర్హతతో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకోనున్నట్టు సెక్రటేరియేట్ వర్గాలు వెల్లడించాయి. మార్చి 6న సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో.. రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలకు గ్రామ పాలన అధికారులను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతోపాటు వీఆర్వో, వీఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో విలీనం చేసింది. ఫలితంగా క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ కుంటు పడింది. దీంతో మళ్లీ గ్రామ పాలన అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

### త్వరలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల (జీపీఓ) నియామకం

తెలంగాణలో మొత్తం 10,954 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర శాఖల్లోకి బదిలీ చేసింది. ధరణి పోర్టల్ వచ్చాక, వారిని రెవెన్యూ శాఖ నుంచి ఇతర శాఖలకు బదిలీ చేశారు. అయితే మాజీ వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



### భూ భారతి చట్టంతో అమల్లోకి కొత్త విధానాలు

తెలంగాణ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ధరణి రిజిస్ట్రేషన్ ని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను జీపీవో (గ్రామ పాలనా అధికారులు)గా తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు ఇచ్చి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని మళ్లీ తీసుకొస్తుంది. వీఆర్వో, వీఆర్ఏ స్థానంలో గ్రామ పాలన అధికారులను నియమించేందుకు పది వేలకు పైగా పోస్టులు మంజూరు చేసింది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది.


### జాబ్ చార్ట్ రెడీ..

అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన విచారణ గ్రామ పాలన ఆఫీసర్లతోనే చేయించేలా జాబ్ చార్ట్ ను ప్రభుత్వం తయారు చేస్తున్నది. కొత్తగా వచ్చిన భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ రికార్డులను మాన్యువల్‌గా వీరితోనే నిర్వహించనున్నది. 12 కాలమ్ ల నుంచి 14 కాలమ్‌లు మాన్యువల్ రికార్డ్స్ లలో పెట్టనున్నట్టు తెలిసింది. దీంతోపాటు గ్రామానికొక అధికారి ఉంటే క్యాస్ట్, ఇన్‌కం వంటి సర్టిఫికెట్లతోపాటు పంచనామా, భూముల రికార్డులు, ప్రభుత్వ భూములు, చెరువులు, నీటి వనరుల పరిరక్షణ సహా భూ సంబంధిత వ్యవహారాల్లో క్షేత్రస్థాయి విచారణ కొత్తగా నియమించనున్న అధికారులకు అప్పగించనున్నది. ల్యాండ్ సర్వే రిలేటెడ్ వర్క్స్ లో అసిస్టెన్స్ చేయడం, వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు, భూ సర్వేకు సహాయకారిగా ఉండడం, విపత్తులు, ఇతర అత్యవసర సేవల్లో తోడ్పాటు అందించడం వంటి బాధ్యతలతోపాటు సాధారణ పరిపాలన శాఖ ఏమైనా డ్యూటీలు అసిస్టెన్స్ చేసేలా డ్యూటీ చార్ట్ రూపొందిస్తున్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

**కలంజ్యోతి, నిర్మల్ :** విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం దిమ్మదుర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విజయ్ కుమార్ రెడ్డి నరేష్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పడాల శ్రీనివాస్ రెడ్డి, కారిటికల్ మాజీ సర్పంచ్ నల్ల లింగారెడ్డి, మాజీ సర్పంచులు సుంకరి రత్నయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాను పర్యాటక రంగంలో అభివృద్ధికి చేయాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి పలు అభివృద్ధి సూచనలు తీసుకెళ్లారు.

**- మిడ్ మానేరు - బోటింగ్..**


రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని పూర్తిస్థాయిలో బోటింగ్, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన ప్రదేశాల్లో ఒకటైన మిడ్ మానేరు,అనేక మంది పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**- నాంపల్లి గుట్ట, రోప్ వే..**

ప్రముఖ పవిత్ర స్థలమైన నాంపల్లి గుట్టపై రోప్ వే ఏర్పాటు చేసి, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రోప్ వే ఏర్పాటుతో భక్తులకు సులభంగా దర్శన భాగ్యం కలిగే అవకాశం ఉండటంతో పాటు, పర్యాటక అభివృద్ధికి బలమైన ప్రోత్సాహం లభించనుంది.

**- హరిత హోటల్ ఆధునీకీకరణ..**

పెండింగ్‌లో ఉన్న హరిత హోటళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేకంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన స్థలంలో నడుస్తున్న హరిత హోటల్‌ను ఆధునికీకరించి మెరుగైన వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





**- అనుబంధ దేవాలయాల అభివృద్ధి..**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను మరింత అందంగా అభివృద్ధి చేయడంతో పాటు అనుబంధ దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా, మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం, సనుగుల శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం, రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, పోతారంలోని శ్రీలొంకరామేశ్వర స్వామి ఆలయం, నాగారం శ్రీసీతారామ ఆలయం, మన్నెగూడెం, భీమారంతో పాటు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఇతర గుట్టలపై వెలసిన దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మరియు భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నీ త్వరలో అమలులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు.





# రేణుకా ఎల్లమ్మ గుడి ఆక్రమణ

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని రత్నగిరి గ్రామంలో సర్వే నంబర్ 3లో 0.08 గుంటల భూమిని 2000 సంవత్సరంలో గౌడ సంఘం కొనుగోలు చేసింది. 2010లో గౌడ్ అన్నల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ గుడిని నిర్మించారు. ఆ భూమిని రంపిస సదాశివరావు అతడి కుమారులు ప్రవీణ్, నవీన్, రంపిస రవీందర్రావు, రాజేశ్వరరావు లు దౌర్జన్యంతో భూమి మాదే, గుడి మాదే, మొత్తం మాదేనంటూ దారిలో చెట్లను అడ్డంగా నరికివేశారు. ఈ భూమి 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి, 15 సంవత్సరాల క్రితం గుడి నిర్మాణం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవడం దారుణమని గౌడ సంఘం నాయకులు వాపోతు న్నారు. ఈ మొత్తం భూమి గౌడ సంఘానికి చెందినదని, మండల తహసీల్దార్, ఎస్సై, గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శులకు వివరిస్తూ గౌడ సంఘానికి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.



## చికిత్స పొందతూ
# వ్యక్తి మృతి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. శుక్రవారం జరిగిన బైక్ యాక్సిడెంట్లో తీవ్రంగా గాయపడిన గబ్బెట లింగయ్య (60) ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. శుక్రవారం బైకుపై వస్తున్న అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి నడుచుకుంటూ వస్తున్న గబ్బెట లింగయ్యను ఢీకొట్టిన ఘటనలో లింగయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు గబ్బెట రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.



# రేపటి నుంచి టెలిఫోన్ ప్రజావాణి

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** రాష్ట్రంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈ నెల 24నుండి ప్రతీ సోమవారం ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తమ అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు టెలి ఫోన్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే 91005 77132 ఫోన్ నంబర్ ను సంప్రదించడం ద్వారా నేరుగా తమ సమస్యలను తెలిపి, దరఖాస్తులను వాట్సప్ ద్వారా పంపవచ్చునన్నారు. టెలిఫోన్ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు యధావిధిగా సాధారణ ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దూర ప్రాంత ప్రజలు టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు సామాజిక అవగాహన అవశ్యం

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**కలంజ్యోతి, నిర్మల్ :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సామాజిక అంశాలపై అవగాహనను కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ సూచించారు. బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన నిర్మల్ కేజీబీవీ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయ పనితీరు, రెవెన్యూ అంశాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా చరిత్ర, రాజ్యాంగం, జనరల్ నాలెడ్జ్ పై పట్టు సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా సాధించవచ్చన్నారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సమీకృత జిల్లా కార్యాలయా లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సలోమి కరుణ, డాక్టర్ శ్రీనివాస్, కేజీబీవీ విద్యార్థినులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

### విద్యార్థుల వసతులపై అరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు. కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.



## ఇల్లంతకుంటలో ఇఫ్తార్ విందు

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో హజ్రత్ అలీ షాహిద్ అయిన సందర్భంగా లబ్బైక్ యా రాసులల్లా యూత్ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎండీ.సమీర్, ఎండి.ఆశ్వక్, ఎస్.కె ఇమ్రాన్ అలీ, ఎస్.కె అజ్మత్, ఎండి సుమేర్, సల్లు, జమీర్, ఫైజాన్, సోహెల్, శహేబాజ్, సుమేర్, ఇమ్రాన్, ఎస్.కె ఓవైజ్, రయ్యన్ పాల్గొన్నారు.



## చెన్నారావుపేటలో..

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** పాత మగ్దూంపురంలోని మహమ్మాదియా మజీద్ చెన్నారావు పేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఎస్ఐ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం ఉంటే ఉపవాస దీక్షలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, అయ్యూమ్, జావీద్, రఫీ, సయ్యద్ బషీర్, పఠాన్ వలి, నానుమస కర్ణాకర్, నన్నెబోయినా రమేష్, అలువాలా శ్రీను, నాంపల్లి మల్లయ్య, ముస్లింలు పాల్గొన్నారు.

### మహనీయుల జయంతి వేడుకలకు

# అధికారిక ఏర్పాట్లు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో భారత రత్న అవార్డు గ్రహీతలు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జయంతి వేడుకలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వేడుకలకు సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద అలంకరణ, పూల మాల వేయడం వంటి పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ లో కాంస్య అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం రూ.16 లక్షల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా సాధారణ ప్రజల రవాణా కు ఎటువంటి ఇబ్బందులు కాకుండా రోడ్ బ్లాక్ జరగాలని, ప్రజలకు వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్, ఈడీఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## రక్త దాన శిబిరం

**కలంజ్యోతి, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7 ని పురస్కరించుకొని ముందుగానే రక్త దాన శిబిరం నిర్వహించామని ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది రక్త దాతలు పాల్గొని రక్త దానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా డా, చీకోటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు మంచి నడవడిక కలిగి ఉండాలి అని,ఆరోగ్యం ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని , యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా డ్రగ్స్ (గంజాయి ) కి అలవాటు పడి ఆరోగ్యం పాడుచేసుకొని బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దు అని, సమాజ సేవ లో భాగంగా యువత ముందు కు వచ్చి స్వచ్చందంగా రక్త దానం చేయటం అభినందనీయం అని అన్నారు. యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొడిసెల రాజశేఖర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొంగాని శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, దూలం రామ్ కుమార్, రాకేష్, రాహుల్, గణేష్, హేమంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి పరామర్శ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ఇటీవల ప్రమాదవ శాత్తు వ్యవసాయ బావిలో పడి జల్లి గ్రామానికి చెందిన తొగరు విజయపాల్ రెడ్డి మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మహమ్మద్ రఫీ, మూడు రమేష్, రాజు తదితరులున్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎసై

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల క్రాస్ రోడ్ వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎసై నరేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసై మాట్లాడుతూ చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వేసవి కాలంలో ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.



## కొండగట్టులో పెరిగిన భక్తుల రద్దీ

ఃశ్రీఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేక అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మొదట భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తూ, చుట్టూ పక్కల నున్న అనుబంధ ఆలయాలనుదర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

– కలంజ్యోతి, మల్యాల

## చిన్న హనుమాన్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు



**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో రాబోయే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్ల సమీక్ష కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డీఓ మధుసూదన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అజన్నను దర్శించుకున్నారు. కార్యక్రమం లో ఆలయ అధికారులు, వివిధ శాఖ ఉన్నత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి లక్షల కొద్దీ భక్తులకు, దీక్ష స్వాముల కోసం అన్నదానం, నీటి సౌకర్యము, ప్రథమ చికిత్స, ప్రసాదాల తయారీ, బందోబస్తు, రవాణా, లైటింగ్, సరైన వసతులు కలిపించడానికి ఆలయ పరిసర ప్రాంతాలు తిరుగుతూ చర్చించారు .



## మున్సిపల్ కమిషనర్‌గా స్పందన

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణ మున్సిపల్ కమిషనర్ గా స్పందన మున్సిపల్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. పట్టణ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

## బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలో శనివారం మహాలక్ష్మి ఫౌంక్షన్ హల్ మండల నాయకులతో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం కరీంనగర్ లో నిర్వహించే కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామ్ మోహన్ రావు, బద్దం తిరుపతిరెడ్డి, సాగర్ రావు, మధుసూదనరావు, జనగాం శ్రీనివాస్, దశరథం, సంగ సత్యనారాయణ, డిష్ మల్లేశం, గుర్రపు మల్లేశం పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్



**కలంజ్యోతి, గీసుగొండ :** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉగాది రోజున సూర్యాపేటలోని మట్టపల్లి ఆలయం నుంచి పేద ప్రజలకు రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సీఎం ప్రారంభించను న్నారని తెలిపారు. ఈ పథకము ద్వారా రెండు కోట్ల మందికి పైగా లబ్ధిదారులు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందుకొనున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా మరోమారు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని రుజువైందన్నారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించనున్న సీఎం రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తెలంగాణ పేద ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని నారాయణ, గ్రామస్తులు గడ్డమీది నారాయణ, కుస రవి, బత్తిని మల్లయ్య, ఏనుగుల పర్శరాములు, కాముటం లాస్మయ్య, చెర్ల మల్లయ్య, పుదారి మల్లయ్య, అంజయ్య, బత్తిని భూమయ్య, గడ్డమీది వీరేశం, బత్తిని స్వామి, తాడూరి పర్శరాం మిన్ రెడ్డి, మంతెన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలో పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కర్రావుల ఎల్లయ్య అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతిచెందాడు. ఈ క్రమంలో మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ తన వంతు కుటుంబానికి భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబాన్ని గొడిశెల జితేందర్ గౌడ్ శనివారం పరమార్శించారు. 25కిలలో బియ్యం, వంట సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్, గన్నేరపు లచ్చయ్య, చిట్యాల సంజీత్, శెనిగరపు అనిల్, మెట్ల వేణు, పసుల రాజు, పసుల బాబు, లింగంపెల్లి అనిల్, దర్శనపు అరవింద్, తదితరులు పాల్గొన్నారు.